
ఏపి, తెలంగాణలో
సాక్షిశ్రీ తెలుగు దినపత్రిక
కోసం జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గం, మండలాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
9848914357


# సాక్షిశ్రీ

ప్రజాగళం తెలుగు దినపత్రిక

సంపుటి: 01 సంచిక: 05 మంగళవారం 09-04-2024, ఎడిటర్: పెద్దబోయిన రవీందర్ యాదవ్, భూక్య సరోజ, పేజీలు: 5 వెల:రూ.2.50

# 17న శ్రీ శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ వేడుకలకు ముమ్మరంగా ఏర్పాట్లు

**భద్రాచలం, సాక్షిశ్రీ న్యూస్:-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో ఈ నెల 17వ తేదీన శ్రీరామనవమి కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి 18వ తేదీన శ్రీరాములూరి పట్టాభిషేకం మహోత్సవాలను నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేస్తుంది. ఈనెల 9న ఉగాదితో బ్రహ్మోత్సవాలను ప్రారంభించి 23వ తేదీ వరకు కొనసాగించనున్నారు ఇందులో 10 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించే ఉత్సవాలను గత ఏడాది తరహాలో అట్టహాసంగా చేయాలని ఆలయ కమిటీ నిర్ణయించింది. పార్కింగ్ ప్రదేశాలు వైద్య శిబిరాలు ప్రసాదాలు తలంబ్రాల కౌంటర్లు చలివేంద్రాలు హోటల్లోని ఆహార పదార్థాల ధరలు ఆర్టీసీ రైల్వే సేవలు వసతి అన్నదానం మరుగుదొడ్లు కంట్రోల్ రూమ్ వంటి వాటి సమాచారాన్ని మ్యాప్ ద్వారా ముందుగానే వెల్లడించేందుకు ఏర్పాటు చేస్తున్నారు గోదావరి వద్ద ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సకాలంలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యేలా చేపడుతున్నారు. వేసవిలో జరిగే ఈ ఉత్సవానికి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చలువ పందిర్ల నిర్మాణాలపై దృష్టి సారించారు.



# ఎమ్మెల్సీ కవితకు చుక్కెదురు

**ఢిల్లీ, సాక్షిశ్రీ న్యూస్:-** మద్యం కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు చుక్కెదురైంది. ఆమెకు తన కుమారుడికి పరీక్షలు ఉన్నందున ఈనెల 16వ తేదీ వరకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని రౌస్ అవెన్యూ లోని సిబిఐ ప్రత్యేక కోర్టులో కవిత పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం ఏప్రిల్ 4వ తేదీన తీర్పును రిజర్వ్ చేసింది .వాదన సమయంలో కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్ ఈడి వ్యతిరేకించింది



ఆమెకు బెయిల్ ఇస్తే కేసు దర్యాప్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపింది .సాక్ష్యాలు ఆధారాలను తారుమారు చేసే అవకాశం ఉందని పేర్కొంది ఇప్పటికే అప్రూవర్గా మారిన కొందరిని ఆమె బెదిరించారని అందుకు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని వాదన సందర్భంగా కోర్టు దృష్టికి తీసుకువచ్చింది. మధ్యంతర బెయిల్ పిటిషన్ను కొట్టివేయాలని ఈడి కోరింది ఈ నేపథ్యంలో మధ్యంతర బెయిల్ పిటిషన్ తోసిపుచ్చుతూ కోర్టు తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు కవిత దాఖలు చేసిన సాధారణ బెయిల్ పిటిషన్ పై సిబిఐ ప్రత్యేక కోర్టు ఈనెల 20వ తేదీన విచారణ జరగనుంది మద్యం కేసులో ఈడి మార్చి 15న ఆమెను అరెస్టు చేసింది.

# తెలంగాణ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు సీఎం రేవంత్



**హైదరాబాద్, సాక్షి శ్రీ న్యూస్:-** తెలంగాణ రాష్ట్రంలో మంగళవారం ప్రజలు ఉగాది పండుగ జరుపుకోనున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. షడ్రుచుల సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఉగాది తెలుగు లోగిళ్ళలో నూతన సంవత్సర శోభను ఉజ్వల భవిష్యత్తుకు రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి దోహదపడాలి రాష్ట్ర ప్రజలకు అన్ని శుభాలే జరగాలి సమృద్ధిగా వానలు కురవాలి పంటలు బాగా పండాలి రైతులకు మేలు జరగాలి అని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

# యువకుడిని చంపి ఇంస్టాగ్రామ్‌లో వీడియోలు

**- నిజాంపేటలో ఘటన**

**హైదరాబాద్, సాక్షిశ్రీ న్యూస్:-** పాత కక్షలు నేపథ్యంలో ఓ యువకుడిని దారుణంగా హత్య చేసిన ఘటన హైదరాబాదులోని బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధి ప్రగతి నగర్ లో చోటుచేసుకుంది .ఎస్సార్ నగర్ లోని దాసారం బస్తీకి చెందిన తేజస్ అలియాస్ సిద్దు గత ఏడాది స్థానికంగా జరిగిన ఓ అత్త కేసులో %ఘ%3 నిందితుడిగా ఉన్నాడు ఆ కేసులో జైలుకు వెళ్లి రెండు నెలల క్రితం విడుదలయ్యాడు ప్రస్తుతం ప్రగతి నగర్ లోని అద్దె ఇంట్లో తన తల్లితో కలిసి జీవిస్తున్నాడు. ఆదివారం రాత్రి సిద్దు తల్లి ఊరికి వెళ్ళింది దీనితో ఒంటరిగా ఉన్న తేజ తన మిత్రులైన

2లో ...



# ముగిసిన పోలింగ్ సిబ్బంది మొదటి శిక్షణ...

## గైర్హాజరైన వారికి 10న ప్రత్యేక శిక్షణ





**మహబూబ్ నగర్, సాక్షి శ్రీ న్యూస్:–** మహబూబ్ నగర్ జిల్లాలోని మూడు నియోజక వర్గాల పోలింగ్ సిబ్బందికి నిర్వహించిన మొదటి శిక్శణ సోమవారంతో ముగిసింది. ప్రిసైడింగ్ అధికారులు, సహాయక ప్రిసైడింగ్ అధికారులు మరియు ఇతర పోలింగ్ అధికారుల శిక్షణ పూర్తయ్యిందని జిల్లా పోలింగ్ శిక్షణా నోడల్ అధికారి డా.శ్రీధర్ సుమన్ తెలిపారు. మహబూబ్ నగర్ నియోజక వర్గం వారికి ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో, జడ్చర్ల నియోజక వర్గం వారికి బీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో, దేవరకద్ర నియోజక వర్గం వారికి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో రోజుకు రెండు బ్యాచుల చొప్పున మొత్తం ఆరు బ్యాచులుగా శిక్షణ పూర్తయ్యిందని తెలిపారు. గత మూడు రోజులుగా జరిగిన శిక్షణా కార్యక్రమంలో గైర్హాజరైన వారికి 10 వ తేదీ బుధవారం నాడు ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక శిక్షణ నిర్వహించనున్నారు. ఎటువంటి సమాచారం లేకుండా, ప్రత్యేక శిక్షణకు కూడా హాజరు కానివారిపై కఠిన చర్యలుంటాయని తెలిపారు.ఈ నెల 6 వ తేదీ నుండి మొదటి శిక్షణా కార్యక్రమం ప్రారంభమైందని, ఆయా పోలింగ్ సిబ్బందికి నిర్ధారిత తేదీల్లో రోజుకు రెండు విడతలుగా శిక్షణ ఇచ్చారని. జిల్లా వ్యాప్తంగా ఈ శిక్షణా కార్యక్రమంలో 1233 పీఓలు, 1219 ఏపీఓలు. 2355 మంది ఓపీఓలు శిక్షణ పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. పోలింగ్ శిక్షణా తరగతులను సంబంధిత సహాయక రిటర్నింగ్ అధికారులు పర్యవేక్షించారు. సిబ్బంది పోలింగ్ విధుల్లో జాగ్రత్తగా అన్ని విషయాల పట్ల అవగాహన పెంచుకోవాలని, ఎటువంటి నిర్లక్ష్యానికి అవకాశం ఇవ్వకుండా, విధులు నిర్వహించాలని సూచించారు. గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని తప్పులు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శ్రీ.రవీందర్, సహాయక రిటర్నింగ్ అధికారులు నవీన్, ముకుంద రెడ్డి తదితర రెవెన్యూ సిబ్బంది. 6గురు జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు, 26 మంది మాస్టర్ ట్రైనర్లు, 26 మంది సాంకేతిక సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.



**మొదటి పేజీ తరువాయి:** మహేష్ శివప్ప సమీర్‌తో కలిసి మద్యం తాగారు సోమవారం తెల్లవారుజామున ప్రగతి నగర్లోని బతుకమ్మ ఘాటు ఎదురుగా నిలబడి ఉండగా గతంలో హత్యకు గురైన తరుణ్ స్నేహితులు సుమారు పదిమందికి పైగా ద్విచక్ర వాహనంపై వచ్చి తేజస్ ను కత్తులతో పొడిచి చంపారు. హత్య తర్వాత నిందితులు సెల్ఫీ వీడియో ద్వారా చిత్రీకరించి ఇంస్టాగ్రామ్ లో పోస్ట్ చేశారు తరుణ్ హత్యకు ప్రతీకారంగా తమ పగ నెరవేర్చుకున్నామంటూ నిందితులు ఆ పోస్టులో పేర్కొనడం విశేషం. ఘటనా స్థలంలో కూకట్పల్లి ఏసిపి శ్రీనివాసరావు బాచుపల్లి సీఐ ఉపేందర్ యాదవ్ పరిశీలించారు. ఘటనకు బాధ్యులుగా భావిస్తున్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.



# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఇల్లందు కోర్టు జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి...

**ఇల్లందు, సాక్షి శ్రీ న్యూస్:–** ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు కక్షిదారుల దాహార్తి తీర్చేందుకు ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం జడ్జి మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి వచ్చే కక్షిదారులు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ముఖ్యంగా వయోవృద్ధులు,పిల్లలు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు.మున్ముందు ఎండ తీవ్రత ఎక్కువ అయ్యే అవకాశాలు ఉండడంతో కక్షి దారులు మంచినీటి కోసం ఈ చలివేంద్ర సౌకర్యాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు భూక్య రవి కుమార్ నాయక్, జనరల్ సెక్రెటరీ సెక్రెటరీ కంపెల్లి ఉమామహేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ కీర్తి కార్తిక్,ట్రెజరర్ సిహెచ్ నవీన్ కుమార్, సీనియర్ న్యాయవాదులు ఎన్. చెన్నకేశవరావు,మామిడి సత్య ప్రకాష్, జూనియర్ న్యాయవాదులు పి. ధనుంజయ రావు,ఎం. మురళీకృష్ణ,కోర్టు సిబ్బంది,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# వేతనాలు చెల్లించాలని పంచాయతీ సిబ్బంది ఎంపీడీవోకు వినతి

**కారేపల్లి, సాక్షి శ్రీ న్యూస్:**–గత కొన్నినెలలుగా గ్రామపంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ సిబ్బందికి వేతనాలు చెల్లించడం లేదని తక్షణం సిబ్బందికి వేతనాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం ఎంపీడీవో జి. సురేందర్ కు వినతి పత్రం అందజేశారు.గత సంవత్సరం సెప్టెంబర్ నెల నుండి మార్చి వరకు జీతాలు రాకపోవడంతో మా కుటుంబాల పోషణ ఇబ్బందికరంగా ఉందని వినతి పత్రంలో తెలిపారు. పండుగల వేళ పస్తులు పడుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు నరేందర్ . గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ ఎస్కే హుస్సేన్ మండల అధ్యక్షుడు. బోల్ల కొమరయ్య మండల కార్యదర్శి . జంగం యాదగిరి ఉపాధ్యక్షుడు. దిండు లచ్చయ్య .శ్రీను. తిరపయ్య .అచ్చయ్య. రాంబాబు .అర్జున్.. శ్రీను గౌరయ్య. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు



# నేడు లేక్ పార్క్ లో ఉగాది పంచాంగ శ్రవణం








**ఇల్లందు అర్బన్, సాక్షిశ్రీ న్యూస్:–** ఇల్లందులో గతంలో ఎన్నడు లేని విధంగా ఉగాది పండుగను పురస్కరించుకొని స్థానిక చెరువు కట్ట వద్ద గల చిల్డ్రన్ లేక్ పార్క్ నందు మంగళవారం సాయంత్రం 6 గంటలకు వేద పండితులచే ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించినట్లు ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు తెలిపారు .,ఈ కార్యక్రమానికి గౌరవ ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య హాజరు కానున్నారని చెప్పారు. పురోహితులు చెప్పే పంచాంగ శ్రవణాన్ని విని ఉగాది పచ్చడి స్వీకరించాలని ప్రజలకు కోరారు

## ఇల్లందు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

– ఇల్లందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు



**ఇల్లందు, సాక్షి శ్రీ న్యూస్:–** క్రోధి నామ సంవత్సరం పర్వదినం సందర్భంగా ఇల్లందు పట్టణ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు .ఈ ఉగాది పట్టణ ప్రజల జీవితాల్లో అంతులేని ఆనందం తీసుకురావాలని రైతులు నిరుపేదలు సామాన్యులు కార్మికులు సమాజంలో ప్రతి ఒక్కరు అన్ని వర్గాల ప్రజలు ఈ సంవత్సరం అంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని డివి ఆకాంక్షించారు .ఈ తెలుగు సంవత్సరంలో సకాలంలో వానలు పడి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. పాడిపంటలతో రైతులు వర్ధిల్లాలని పల్లెలు కళకళలాడాలని రాష్ట్ర ప్రజలంతా అభివృద్ధి ఫలాలను మెండుగా అందుకోవాలని ఆకాంక్షించారు షడ్రుచుల ఉగాది తెలుగువారి ఎనలేని జీవితాల్లో ఆనందం ఐశ్వర్యం తీసుకురావాలని అభిలాషించారు ఉగాది రోజున ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని కోరారు.

## జర్నలిస్టులకు ఉగాది శుభాకాంక్షలు

### ఇల్లందు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్

**ఇల్లందు, సాక్షి శ్రీ న్యూస్:–** తెలుగు నూతన సంవత్సరాది క్రోధి నామ ఉగాది పర్వదినం సందర్భంగా అధ్యక్షుడు రవీందర్ యాదవ్ జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు .జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. అలాగే పట్టణ ప్రజలకు కూడా ప్రత్యేక ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.



# తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

## – హిందీ సేవ భారతి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు భూక్య రాంబాబు



**ఇల్లందు, సాక్షిశ్రీ న్యూస్:–** తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు హిందీ సేవా భారతి రాష్ట్ర అధ్యక్షులు భూక్య రాంబాబు శుభాకాంక్షలు తెలిపారు.శ్రీక్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ వ్యవసాయ రంగంగా పరిగణించే ఈ ఉగాది పండుగ రైతన్న జీవితంలో సుఖసంతోషాలతో జీవిస్తూ,పచ్చని పాడిపంటలతో తెలుగు రాష్ట్రాల రైతాంగం వర్ధిల్లాలని కోరారు.శ్రీక్రోధి నామ సంవత్సర ఉగాది పండుగ సంవత్సరం తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ ఇంట సుఖసంతోషాలు వెలివేరుస్తూ భోగభాగ్యాలతో వర్ధిల్లాలని హిందీ సేవా భారతి రాష్ట్ర అధ్యక్షులు భూక్య రాంబాబు ఆకాంక్షించారు.



# ట్రాఫిక్ అవస్థలు...




## –రోడ్డు పక్కన పార్కింగ్ స్థలాలు కబ్జా..?
## – వాహనదారుల ఇక్కట్లు..

**బయ్యారం, సాక్షిశ్రీ న్యూస్:–** మహబూబాబాద్ ప్రధాన రహదారిపై ప్రయాణం చేయాలంటే ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు,కాంప్లెక్స్ యజమానులు రోడ్డు ఫుట్ పాత్ స్థలాలు ఆక్రమించి,చిరు వ్యాపారుల నుండి రోజు వారి కిరాయిలు వసూళ్లు చేస్తూ రోడ్డు పై ప్రయాణించే వాహనాదారులు పార్కింగ్ చేయాలంటే రోడ్డుపైనే తమ వాహనాలు ఆపాల్సిన దుస్థితి నేలకొంది. బయ్యారం మండల కేంద్రం ఎప్పుడు రద్దిగా ఉండే రోడ్డు ఇరువైపుల ఫుట్ పాత్ లేకుండా రోడ్డు అంచుల వరకు చిల్లర దుకాణాలు వ్యాపారం సాగిస్తున్నాయి.దూరప్రాంతాల నుండి వచ్చే పోయే వాహనాలు ఏదైన పని ఉండి వాహనం పార్కింగ్ చేద్దామన్నా అక్కడ ఖాళీ జాగా కనపడదు. మండల కేంద్రానికి చుట్టు పక్కల గ్రామాలవారు అనేక పనుల మీద వచ్చి వెళ్లడం పరిపాటిగా మారింది,టు వీలర్ ఇతర వాహనాలు రోడ్డు పైనే పార్కింగ్ చేయవల్సి వస్తుందని వాహనదారులు ఆరోపిస్తున్నారు,ఎదురెదురుగా వచ్చే వాహనాలకు దారి ఇవ్వాలంటే వాహనచోదకులకు ప్రమాదకరంగా మారిందని తెలుస్తుంది.80ఫీట్ల రోడ్డు,20 ఫీట్లే దర్శనం, సైడ్ డ్రేనేజి దాటి రోడ్డు పక్కనే షాపులు. బయ్యారం మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటరు సమీపంలో 80 ఫీట్ల రోడ్డు ఉంది. రోడ్డు మద్య బాగం నుండి ఇరువైపుల 50 ఫీట్లు వదిలి సైడ్ డ్రైనేజి ఆర్ అండ్ బి అధికారులు ఏర్పాటు చేశారు.సైడ్ డ్రైనేజి దాటి,ఇరువైపుల షాపుల వారు బిటి రోడ్డుకు 5 నుండి 6 ఫీట్ల సరిహద్దులో షాపులు కొనసాగిస్తున్నారు.కొంత మంది శాశ్వత నిర్మాణం ఉన్న షెట్టర్ యజమానులు తమ షాపు ముందు స్థలం మాదే అని చిల్లర వర్తకులకు రోజు వారి కిరాయిల పేరిట వారి వద్ద వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది,ఏదైనా అనుకోని సంఘటన ప్రమాదం జరిగితేనే అధికారులు స్పదిస్తారా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబదిత అధికారులు స్పదించి హైవే రోడ్డుపై ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని అనుమతి కోరుకుంటున్నారు, అనుమతి లేకుండా ఏర్పాటు చేసి తాత్కాలిక నిర్మాణాలు తొలగించాలని పలువురు వాహన దారులు స్థానికులు వేడుకుంటున్నారు.







# మంత్రి పొంగులేటిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**కారేపల్లి, సాక్షిశ్రీ న్యూస్:–** తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రిపొంగులేటిశ్రీనివాసరెడ్డిని సోమవారం కారేపల్లి కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు మర్యాదపూర్వకంగా కలిశారు.జూలూరుపాడు పర్యటనలో ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకులు ఇమ్మడి తిరుపతిరావు కలిసి ప్రజల అభీష్టం మేరకు కారేపల్లి మండలంలో పర్యటన చేపట్టవలసిందిగా కోరారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో పర్యటన చేపడతామని అన్నారు. ఎంఎల్ఏ రాందాస్ నాయక్ నాయకత్వంలో కలిసి పని చేయాలని కోరుతూ.ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఇమ్మడికి మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ డేగల ఉపేందర్,తొగర శ్రీను,తదితరులు పాల్గొన్నారు.



# ప్రారంభమైన కోటమైసమ్మ జాతర



**కామేపల్లి, సాక్షి శ్రీ న్యూస్:–** మండలంలోని కొత్త లింగాల గ్రామంలో శ్రీ కోటమైసమ్మ తల్లి జాతర మహోత్సవాల్లో మొదటి రోజు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన్నారు అనంతరం పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు మొదటగా గణేష్ పూజ మండపదరణ, కుంకుమ పూజ వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు మరో రెండు రోజులు పాటు జరుగు ఈ జాతర మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చెయ్యాలి అని నిర్వాకులు కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ మండల అధ్యక్షుడు గింజల నర్శింహ రెడ్డి సొసైటీ చెర్మాన్ గుజ్జర్లపూడి రాంబాబు ఎంపీటీసీ రాంరెడ్డి జగన్నాథ రెడ్డి దమ్మలపాటి సత్యనారాయణ పింజరమడుగు ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య బట్టు నాను ఈర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు